డీఎంఈ డాక్టర్ వాణి నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ శ్రీభూషణ్ రాజు

జీవన్‌దాన్ నోడల్ అధికారిగా శ్రీభూషణ్ రాజు బాధ్యతల స్వీకరణ

ఖైరతాబాద్, నవంబర్ 8 : నిమ్స్ సీనియర్ నెఫ్రాలజీ వైద్యుడు డాక్టర్ శ్రీభూషణ్ రాజు జీవన్‌దాన్ నోడల్ అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి చేతుల మీదుగా ఆర్డర్ కాపీ తీసుకున్నారు. నిమ్స్ దవాఖానలో సుదీర్ఘ అనుభవం ఉన్న వైద్యులుగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బాధ్యతలు చేపట్టిన రోజే ఓ బ్రెయిన్‌డెడ్ రోగి అవయవదానానికి కుటుంబ సభ్యులకు దాని విశిష్టతను తెలిపి వారిని జాగృతం చేశారు. నిమ్స్ చరిత్రలో ఈ ఏడాది 151 అవయదానాలు జరగడం విశేషం.

నేటి నుంచి సమగ్ర ఇంటింటి సర్వే

సిటీబ్యూరో, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శనివారం నుంచి ప్రారంభం కానున్నది. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఈ నెల 6వ తేదీ నుంచి సర్వే రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమవ్వగా, మూడు రోజుల పాటు ఇంటింటి స్టిక్కర్ల పంపిణీ జరిపారు. మూడు రోజుల్లో ఎన్యుమరేటర్ ప్రతి ఇంటిలో కుటుంబాల వివరాలను నమోదు చేస్తూ ఇంటి నంబర్, కుటుంబ యజమాని పేరుతో కూడిన స్టిక్కర్‌ను ఇంటి గోడలపై అతికించారు. గ్రేటర్‌లో 13,35,673 ఇండ్లను లిస్ట్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ వేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపడతామని, 30 వరకు కొనసాగుతుందని వివరించారు.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సిండికేట్ Syndicate
కర్మాన్‌ఘాట్ బ్రాంచ్, కర్మాన్‌ఘాట్ క్రాస్ రోడ్స్, హైదరాబాద్-500079. సెల్: 9110764333 / 040-24094778

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు ఆభరణములను తాకట్టుపెట్టి ఋణము పొందినారు. అట్టి ఋణము నిర్ణీత గడువులో చెల్లించనందున వారికి మా వద్ద నమోదు చేయబడిన చిరునామాలకు నోటీసులు పంపించడమైనది. అయిననూ ఎటువంటి స్పందన లేనందున వేలం వేయుటకు నిర్ణయించబడినది. సదరు బంగారు ఆభరణములను **ఎక్కడ ఎలా ఉన్నవి అలాగే** అనే ప్రతిపాదికపై **తేది.25.11.2024** సోమవారం సా॥ 4 గం.లకు **కర్మాన్‌ఘాట్ శాఖ** ఆవరణలో వేలము నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలమునందు పాల్గొనగలరు.

ఖాతా నంబరు	ఋణగ్రహీత చిరునామా	జారీ తేదీ
180022053264	కోడిజుట్టు మల్లేష్ తండ్రి లేట్ కె కిషన్ ఇ.నెం.8-4-90/4/1, ఉదయ్ నగర్ కాలనీ, కర్మన్‌ఘాట్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500059	29-09-2021
180064690496	కోడిజుట్టు మల్లేష్ తండ్రి లేట్ కె కిషన్ ఇ.నెం.8-4-90/4/1, ఉదయ్ నగర్ కాలనీ, కర్మన్‌ఘాట్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500059	23-03-2022
180146038600	సబావత్ శ్రీను, ఇ.నెం. 9-41, ఫ్లాట్ 26, ఓల్డ్ గాయత్రి నగర్, SBH బ్యాంక్ దగ్గర, జిల్లెలగూడ, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500097	24-01-2023
180156365458	తిరువాయిపాటి రవీంద్ర, ఫ్లాట్ నం. 411, శ్రీ సత్య సాయి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, దుర్గా నగర్ కాలనీ, బైరామల్‌గూడ, కర్మన్‌ఘాట్-500079	27-02-2023
180217055899	తిరువాయిపాటి రవీంద్ర, ఫ్లాట్ నం. 411, శ్రీ సత్య సాయి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, దుర్గా నగర్ కాలనీ, బైరామల్‌గూడ, కర్మన్‌ఘాట్-500079	06-09-2023
30728390002582	దెంది అశోక్ రెడ్డి, ఇ.నెం.17-1-382/4/72, ప్రెస్ కాలనీ, చంపాపేట్ సెల్ 9704164450 హైదరాబాద్, తెలంగాణ-500059	02-12-2020

నిబంధనలు: 1) ఏ నోటీసు లేకుండా, ఏకారణం చూపకుండా వేలం తేదీని పొడిగించుటకు, రద్దుచేయుటకు మరియు తగిన ధర రానిచో తిరిగి వేలం నిర్వహించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.
2) వేలం పాటలో పాల్గొనదలచినవారు **25.11.2024** సోమవారం రోజున సా.4.00 గం.లలోగా 10,000/- రూపాయలు ధరావత్తుగా చెల్లించవలెను.
3) వేలంలో గెలిచిన పాటదారులు పాట మొత్తమును వేలం పూర్తి అయిన వెంటనే చెల్లించి వస్తువులను తీసుకుని వెళ్లవలెను. లేనిచో చెల్లించిన ధరావత్తును స్వాధీనపరుచుకొనబడును.
4) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకువారికి పూచీ ఏమీలేదు.
5) ఇతర నియమ నిబంధనలు, షరతులకై బ్యాంకు మేనేజర్ గారిని సంప్రదించగలరు.
ముఖ్య గమనిక: 1) మేము పంపిన నోటీసు అందనివారు ఈ ప్రకటనను నోటీసుగా భావించి, వేలం తేదీలోగా బాకీ చెల్లించి మీ ఆభరణములను తీసుకొనగలరని విజ్ఞప్తి. లేనిచో తమ వస్తువులు వేలం వేయబడును.
2) ఖాతాదారులలో ఎవరైనా మరణించి ఉండిన వారి వారసులకు కూడా ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేయడమైనదిగా భావించవలెను.
3) వేలం తరువాత బాకీ పూర్తిగా రద్దుగాని పక్షంలో మిగిలిన బాకీ పైకం కొరకు బాకీ దారునిపై లేదా వారసులపై చట్టరీత్యా చర్యతీసుకోబడును.

తేది:08.11.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి

దవాఖానలపై అధికారుల దాడులు

అనుమతి లేకుండా మత్తు ఇంజక్షన్‌లు విక్రయించడం చట్టరీత్య నేరం

డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీ కమలాసన్‌రెడ్డి

సిటీబ్యూరో, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): అనుమతి లేకుండా అక్రమంగా నార్కొటిక్, సైకొట్రోపిక్ సబ్‌స్టెన్సెస్ డ్రగ్స్ విక్రయిస్తున్న నగరంలోని పలు దవాఖానలపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, అబ్కారీ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్ద ఎత్తున కెటమైన్, ఫెంటనైల్ ఇంజక్షన్స్ నిలువలను సీజ్ చేశారు. డీసీఏ డీజీ, అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం... నగరంలోని కొన్ని ప్రైవేటు దవాఖానల్లో అనుమతి లేకుండా నార్కొటిక్, సైకొట్రోపిక్ సబ్‌స్టెన్సెస్ ఔషధాలు విక్రయిస్తున్నారు. క్లినికల్‌గా వినియోగించే ఈ ఔషధాలు విక్రయించాలంటే కచ్చితంగా డీసీఏ నుంచి ఎన్‌డీపీఎస్ లైసెన్స్ తీసుకోవాలి. కానీ, నగరంలోని కొన్ని దవాఖానల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి చాంద్రాయణగుట్ట ప్రాంతంలోని బకోబన్ హాస్పిటల్, సికింద్రాబాద్, బౌద్ధనగర్‌లోని బీవీకే రెడ్డి హాస్పిటల్స్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో బకోబన్ హాస్పిటల్‌లో అక్రమంగా నిలువ చేసిన 47 ఫెంటనైల్ సిట్రేట్ ఇంజక్షన్ ఆంపిల్స్‌ను సీజ్ చేసి, దవాఖాన యజమాని అబ్దుల్ రహ్మాన్‌పై చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బీవీకే రెడ్డి హాస్పిటల్‌లో 21ఆంపిల్స్ ఫెంటనైల్ సిట్రేట్ ఇంజక్షన్స్, 9 కెటమైన్ హైడ్రోక్లోరైడ్ ఇంజక్షన్ వయల్స్, 2 మిడజోలం ఇంజక్షన్ వయల్స్‌ను సీజ్ చేసి, బీవీకే రెడ్డి హాస్పిటల్‌కు చెందిన టి.నరేశ్‌కుమార్‌పై ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ దాడుల్లో చార్మినార్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మి, సికింద్రాబాద్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బి.గోవింద్‌సింగ్, చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్‌రావు, ముషీరాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.రామకృష్ణ, ఎస్‌ఐలు కె.శ్వేతాకుమారి, కె.ప్రసన్న రెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దాడులు జరుపుతున్న అధికారులు

అనుమతి లేకుండా మత్తు ఇంజక్షన్‌లు విక్రయిస్తే కఠిన చర్యలు: డీజీ కమలాసన్‌రెడ్డి

ఎన్‌డీపీఎస్ అనుమతి లేకుండా దవాఖానల్లోగాని లేదా మెడికల్ షాపుల్లోగాని మత్తు ఇంజక్షన్‌లు విక్రయించడం నేరం. క్లినికల్‌గా వినియోగించే ఈ మత్తు ఇంజక్షన్‌లను కేవలం అనుభవజ్ఞులైన వైద్యులు మాత్రమే రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మత్తు ఇంజక్షన్‌లు మోతాదు ఏమాత్రం ఎక్కువైనా వాటిని తీసుకున్నవారు మృతిచెందే ప్రమాదం ఉంది. అందుకని అనుమతి లేకుండా ప్రజల ప్రాణాలకు హాని కలిగించే విధంగా మత్తు ఇంజక్షన్‌లు విక్రయించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు.

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి

జల్సాల కోసం డ్రగ్స్ వ్యాపారం

ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన నిందితుడు

వివరాలు వెల్లడించిన మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబర్ 8: పదో తరగతి ఫెయిల్ అయ్యాడు..జల్సాలకు అలవాటుపడ్డాడు. బేకరీలో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తే వచ్చే డబ్బులు సరిపోలేదు. విలాసవంతమైన జీవనం కోసం ప్రభుత్వ నిషేధిత మాదకద్రవ్యాలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు చేపడుతూ చివరకు పోలీసులకు చిక్కి జైలు పాలయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొంపల్లిలో ఓ యువకుడు ఎండీఎంఏ డ్రగ్‌ను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మేడ్చల్ ఎస్ఓటీ, పేట్‌బషీరాబాద్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో ఓ యువకుడు చిక్కాడు. అతడి వద్ద డ్రగ్స్ లభ్యం కావడంతో అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించారు. గుజరాత్‌కు చెందిన గౌలాని ఆషీఫ్(30) కొన్నేండ్ల కింద తన కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వలస వచ్చి కొంపల్లిలో ఉంటున్నాడు. బేకరీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా కుటుంబ అవసరాలకు, జల్సాలకు డబ్బులు చాలకపోవడంతో మత్తు పదార్థాల వ్యాపారంలోకి దిగాడు. దీంతో ఎండీఎంఏ డ్రగ్స్‌ను మహారాష్ట్ర ముంబై నుంచి దిగుమతి చేసుకొని స్థానికంగా ఆన్‌లైన్ ద్వారా కస్టమర్లతో అమ్మకాలు చేపడుతున్నాడు. నిందితుడి వద్ద లభించిన 20 గ్రాముల ఎండీఎంఏ విలువ రూ.4 లక్షల 40 వేలు ఉంటుందని తెలిపారు. అతడి నుంచి డ్రగ్‌ను కొనుగోలు మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని ప్రధాన నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో మేడ్చల్ అదనపు డీసీపీ పి.శోభన్‌కుమార్, ఏసీపీ రాములు, పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్, ఎస్ఓటీ సీఐ ఆర్.శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భుజంగరావు మధ్యంతర బెయిల్‌పై

ముగిసిన వాదనలు

13న తీర్పు రిజర్వు చేసిన కోర్టు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ భుజంగరావు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కోరుతూ న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం వాదనలు పూర్తయ్యాయి. ఇరు వర్గాల వాదనలు విన్న 1వ అదనపు జిల్లా కోర్టు జడ్జీ రమాకాంత్ 13కు తీర్పును రిజర్వు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 13 వరకు నిందితుడు కోర్టు ఎదుట హాజరు కావాల్సిన అవసరం లేదని ఆదేశాలు జారీ చేసింది. 13న వెలువడే తీర్పు అనంతరం నిందితుడు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని కోర్టు సూచించింది. వైద్య పరీక్షలు, వైద్యులందించే చికిత్స నిమిత్తం గడువును పెంచాలని వైద్య రిపోర్టులను కోర్టుకు సమర్పించారు. ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు పూర్తి చేసిన వైద్యులు అందుకు కావాల్సిన చికిత్సను అందిస్తున్నారని తెలిపారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాత్రం అభ్యంతరం తెలిపారు. ఇప్పటివరకు మూడు సార్లు చికిత్సల కోసం గడువును పొడిగించడం జరిగిందని, సాక్షులను తారుమారు చేసే అవకాశాలున్నాయని కోర్టుకు వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఐ-న్యూస్ ప్రతినిధి శ్రావణ్‌కుమార్ విదేశాల్లో ఉన్నందున వారిపై కొనసాగుతున్న నాన్ బెయిలబుల్ వారెంట్‌పై అధికారులు చర్యలు చేపడుతున్నట్లు ఇటీవల పీపీ కోర్టుకు మెమో ద్వారా తెలిపారు. అమెరికాలో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌రావుకు అక్కడి పౌరసత్వం గ్రీన్‌కార్డు లభించిందని విశ్వసనీయ సమాచారం.

ఎంఎన్‌జే దవాఖానలో మందుల కొరత అవాస్తవం

డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు

సిటీబ్యూరో, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): ఎంఎన్‌జే దవాఖానలో మందుల కొరత వల్ల రోగులు ఇబ్బందులకు గురవుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని దవాఖాన డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. క్యాన్సర్ రోగులకు ఇవ్వాల్సిన మందులు ఎట్టి పరిస్థితుల్లో నిలిపివేయడం గాని, ఇవ్వడంలో ఆలస్యం గాని చేసే అవకాశమే లేదని ఆయన వివరణ ఇచ్చారు. అన్ని దవాఖానల మాదిరిగానే మూడు నెలల ముందే అడ్వాన్స్‌గా అవసరమైన మందులకు సంబంధించి ఇండెంట్ పెట్టడం జరుగుతుందన్నారు. అయితే కొన్ని ఖరీదైన మందులు మాత్రం సీఎం, పీఎం రిలీఫ్ ఫండ్ కింద ముంబై నుంచి నేరుగా మందుల తయారీ కంపెనీ నుంచే రావాల్సి ఉంటుందన్నారు. నాట్కో ఫార్మా కంపెనీ వారు కొన్ని రంగాల మందులను విరాళంగా మాత్రమే ఇస్తారని, అవి వారు కచ్చితంగా ఇవ్వాలనే నిబంధన ఎక్కడా లేదని డైరెక్టర్ తేల్చి చెప్పారు. వారి కంపెనీకి సంబంధించి జరుగుతున్న ఆడిట్ కారణంగా నాట్కో విరాళంగా ఇచ్చే మందులను తాత్కాలికంగా నిలిపివేశారని, దాని వల్ల రోగులకు ఎలాంటి నష్టం ఉండబోదన్నారు. దాతలపై ఆధారపడకుండా ఎంఎన్‌జే నుంచి రోగులకు ఔషధాలను అందజేస్తున్నట్లు దవాఖాన డైరెక్టర్ డా.శ్రీనివాస్ స్పష్టం చేశారు.

చెత్తను స్వచ్ఛ వాహనాలకు అందించాలని జీహెచ్‌ఎంసీ అధికారులు అవగాహన కల్పిస్తున్నా.. కొంతమంది ఇష్టానుసారంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. దీంతో అటుగా వెళ్లేవారు చెత్త నుంచే వచ్చే దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

జీహెచ్‌ఎంసీ సీనియర్ అసిస్టెంట్‌కు ఏడాది జైలు

20వేల జరిమానా విధించిన ఏసీబీ కోర్టు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): 2013లో లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన జలగం వెంకటేశ్వరరావుకు ఏడాది జైలుశిక్షతో పాటు రూ.20వేల జరిమానా విధిస్తూ నాంపల్లిలోని ఏసీబీ కోర్టు జడ్జీ శుక్రవారం తీర్పు వెల్లడించారు. మ్యుటేషన్ పేరు మార్పు కోసం లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు. ఏసీబీ అధికారులు పథకం ప్రకారం నిందితుడిని పట్టుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన తర్వాత కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ సర్కిల్-4లో సీనియర్ అసిస్టెంట్‌గా వెంకటేశ్వరరావు పనిచేస్తున్నాడు. గతంలో జీహెచ్‌ఎంసీలో పనిచేస్తున్న సమయంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు అదుపులోకి తీసుకుని సేకరించిన సాక్ష్యాధారాల్ని కోర్టుకు సమర్పించారు. సుదీర్ఘ విచారణ చేపట్టిన కోర్టు నిందితుడిపై నేరం రుజువు కావడంతో శిక్ష ఖరారు చేసింది. ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేసుకునేందుకు నిందితుడికి సమయాన్ని ఇస్తూ కోర్టు తీర్పులో పేర్కొంది.

రేవంత్‌కు సద్బుద్ధిని ప్రసాదించాలి

లక్ష్మీనర్సింహ స్వామికి విన్నవించిన చైతన్యపురి డివిజన్ మూసీ పరివాహక కాలనీవాసులు

ఎల్బీనగర్, నవంబర్ 8 : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం రోజున మూసీ పరివాహక కాలనీవాసులు తమ నిరసన కొనసాగించారు. ముఖ్యమంత్రికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ మూసీ పరివాహక కాలనీవాసులు చైతన్యపురిలోని లక్ష్మీ నర్సింహ స్వామి వారిని వేడుకుని వినతి పత్రం సమర్పించారు. మా ఇండ్లను ఆక్రమించాలన్న కుటిల బుద్ధితో మూసీ అభివృద్ధి పేరుతో చేస్తున్న రభస నేపథ్యంలో కాలనీవాసులు సీఎంకు సద్బుద్ధిని ప్రసాదించి.. మా ఇండ్లను కాపాడాలంటూ కాలనీవాసులు లక్ష్మీ నర్సింహ స్వామి వారికి వినతిపత్రం సమర్పించారు. న్యూ మారుతీనగర్, చైతన్యపురి వాసులు చైతన్యపురిలోని లక్ష్మీ నర్సింహస్వామికి తమ ఆవేదన తెలిపి నిరసన వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ లక్ష్మీ నర్సింహ స్వామికి వినతిపత్రం సమర్పిస్తున్న చైతన్యపురి డివిజన్ మూసీ పరివాహక కాలనీవాసులు

బాలికపై లైంగిక దాడి

యువకుడు అరెస్ట్

సైదాబాద్, నవంబర్ 8 : బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక దాడికి పాల్పడ్డ యువకుడిని సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శంకర్ కథనం ప్రకారం...కాచిగూడ పార్ధివాడకు చెందిన యువకుడు (21) సైదాబాద్ సింగరేణికాలనీలో నివసించే సమీప బంధువుల ఇంటికి తరుచూ వస్తున్నాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బాలిక పై అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా ఆమె పై లైంగికదాడికి పాల్పడ్డాడు. రెండు రోజులుగా బాలిక ముభావంగా ఉండటంతో కుటుంబ సభ్యులు అడగడంతో జరిగిన విషయం చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి విచారణ చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

నాంపల్లిలో న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం

కార్యక్రమానికి హాజరైన కార్యదర్శి అరుణకుమారి, డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్లు

ఉచిత న్యాయ సేవలందించాలి

కార్యదర్శి అరుణకుమారి పిలుపు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): నిర్విరామంగా ఉత్తమ ఫలితాలు అందిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవాన్ని హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ.. ఉచిత న్యాయ సేవలందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని, సహకరిస్తున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జైలులో విచారణ ఖైదీలుగా కొనసాగుతున్న వారి కోసం ఏర్పాటు చేసిన జైలు అదాలత్ కార్యక్రమం ద్వారా 300పైగా ఖైదీలు విడుదలయ్యారన్నారు. మాదక ద్రవ్యాల వాడకం పై నివారణ చర్యల గురించి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డబ్బులు ఖర్చుచేసి న్యాయవాదులను నియమించుకోలేని వారికి ఉచిత న్యాయ సేవలందించేలా న్యాయవాదులు ప్రతీ ఒక్కరూ శపథం చేయాలని నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పారా లీగల్ వలంటీర్లు, మీడియేషన్ సెంటర్లకు చెందిన న్యాయవాదులు వినోద్‌కుమార్, డిఫెన్స్ న్యాయవాదులు ఫసియోద్దీన్, లక్ష్మి, నరేశ్, త్రివిక్రమ్ రెడ్డి, డి.అనంత రఘు, సిబ్బంది శుభాష్‌చంద్ర, ఫాతిమాబేగం, సలీం పాల్గొన్నారు.

నిలోఫర్‌కు నీటి కష్టాలు

సమస్యను పునరుద్ధరించాం

సూపరింటెండెంట్ డా.రవికుమార్

సిటీబ్యూరో, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): నీటిని పంపింగ్ చేసే మోటర్ పాడవడంతో నిలోఫర్‌లో గత రెండు మూడు రోజులుగా నీటి కష్టాలు తప్పడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే నీటి సరఫరాలో ఏర్పడిన అంతరాయం ప్రభావం రోగులపై పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నట్లు దవాఖాన అధికారులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే...నిలోఫర్ దవాఖానలో గత రెండు మూడు రోజులుగా నీటిని పంపింగ్ చేసే మోటర్ పాడవడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆపరేషన్‌లు సైతం ఆగిపోయే పరిస్థితులు ఎదురైనట్లు పుకార్లు షికారు చేశాయి. దీనిపై దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ స్పందిస్తూ నిలోఫర్‌లో పంపింగ్ మోటర్ పాడైన మాట వాస్తవమే అని, దాని వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్నిరకాల ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. దవాఖానలో నీటి కొరత వల్ల ఆపరేషన్‌లు ఆగిపోయినట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని గురువారం రాత్రి 15 సిజేరియన్ ఆపరేషన్‌లు జరిగినట్లు ఈ సందర్భంగా నిలోఫర్ సూపరింటెండెంట్ డా.రవికుమార్ నమస్తే తెలంగాణకు వివరించారు.

సీపీఆర్ చేసి.. ప్రాణాలు కాపాడి..

మానవత్వం చాటుకున్న హోంగార్డు

మెహిదీపట్నం, నవంబర్ 8: రోడ్డుపై పడి అపస్మారక స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి ట్రాఫిక్ పోలీసులు సీపీఆర్ చేసి ప్రాణం పోసిన ఘటన శుక్రవారం మెహిదీపట్నం నానల్‌నగర్‌లో చోటు చేసుకుంది. లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య కథనం ప్రకారం.. నానల్‌నగర్ బస్టాప్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి కిందపడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు సుబ్బారెడ్డి గమనించి.. అతడు గుండెనొప్పితో పడిపోయినట్లు గ్రహించి ఆ వ్యక్తికి సీపీఆర్ చేసి ఊపిరి పోశాడు.అనంతరం అతడిని అంబులెన్స్‌లో సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అతడు సమీపంలోని సాలార్జంగ్ కాలనీలో నివసించే మహ్మద్ ఖలీలుద్దీన్(36)గా గుర్తించారు. ఎంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి వ్యక్తి ప్రాణాలను కాపాడిన ట్రాఫిక్ హోంగార్డు సుబ్బారెడ్డిని గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ అంజయ్య అభినందించారు.

అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ చేస్తున్న ట్రాఫిక్ హోంగార్డు సుబ్బారెడ్డి

కులీ ఖుతుబ్‌షాహి స్టేడియంలో శుక్రవారం జరిగిన ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్‌లో విజేతలను అభినందిస్తున్న భారత మాజీ వాలీబాల్ ప్లేయర్ కిరణ్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-332542

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-339312

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6/11 కాశీ; 16/11 కామాఖ్య; 25/11 రామేశ్వరం బస్సు; 11/12 కర్ణాటక; 021/2 కాశీ యాత్ర @ 9908844377. NT-336740

PLOT FOR SALE

★కంపెనీ వార్షికోత్సవం ఆఫర్: ఆలేరుకు అతి సమీపంలో వరంగల్ హైవే కేవలం గుంట: 2,49,999/- మాత్రమే. Ph: 7207166289. NT-339304

SPOKEN ENGLISH

★Learn Spoken English Online. Call: B.Venkateshwarloo, M.A. English. 9502699896. NT-334836

LAND FOR SALE

★LAND FOR SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda, One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Near by proposed 300 Ft. wide GREEN FIELD Road to upcoming 4th City. Ph: 9618537642. NT-339202

FLAT FOR SALE

★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247. NT-332541

★Neredmet Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2 & 3 BHK Dlx. Flats with Occupancy Certificate, No GST, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. NT-1447

HOUSE FOR SALE

★House for Sale: G+3 Flr. Koheda ESI Despencer Opp. CR Nagar Clny. Plot 47 part East & South Corner 40-0" Rds., 220 Sq.yd. 6200 Sft. Ph: 7995170539 / 8008170539 / 9912382688. NT-334545

WANTED

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు, PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 9154638558. NT-334541

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

WANTED HELPERS

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513. NT-335863_All

CHANGE OF NAME

★I, SURESH, S/o. Setla Balram, R/o. H.No. 2-3-720/A/12, Beside Ashoka Function Hall, Govind Nagar, Amberpet, Hyderabad-500 013, have Changed My Name from SURESH to SETLA SURESH, S/o. Setla Balram for all purposes. NT-339201

★I, S.HEMALATHA, W/o. Setla Murali, R/o. H.No. 2-3-720/A/12, Beside Ashoka Function Hall, Govind Nagar, Amberpet, Hyderabad-500 013, have Changed My Name from S.HEMALATHA to SETLA HEMALATHA, W/o. Setla Murali for all purposes. NT-339201

LOST

★I, S.RAHAMAT ULLA, S/o. Syed Akbar, R/o. H.No. 13-3-581, Janab Galli, Jiyaguda, Karwan, Asifnagar, Hyderabad, T.S. My Original Registered Sale Deed Document No. 2444/1988, Dt: 05-03-1988 has been Lost by me while I was travelling from Jiyaguda to Puranapul. If anybody found, please Contact: 6281894579. NT-326702

★I, VENKATA SURYA SUBRAHMANYAM RACHERLA, S/o. Venkata Rao Racherla, R/o. Flat No. 306, Block No. C, Ramky One Galaxia, Nallagandla, Serlingampally, RR Dist., Hyd-500 019, TS. I have Lost My Original Sale Deed Documents No. 4438/1982, Date: 21-06-1982, SRO Peddamberpet, while travelling House to Serlingampally on 03-11-2024. If anybody found, pls. Cont: 9989367514. NT-326703

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205